
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 30-11-2024 | సంపుటి : 15 | సంచిక : 144 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




## పోటు ప్రసాద్ అజరామరుడు

- ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్ఫూర్తి
- ఇబ్బందులకు ఎదురెళ్లిన ధీశాలి
- ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు
- పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు

2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

# హమ్మ.. రేవంతూ!

## తెలంగాణ తల్లి విగ్రహం సీఎం చెప్పినట్టే!



- అందుకు సంబంధించి నిపుణులతో ప్రత్యేక డిజైన్లు
- దగ్గరుండి పనులను చేయిస్తున్న సీఎం రేవంత్
- విగ్రహ ఏర్పాటును పరిశీలించిన ముఖ్యమంత్రి
- విగ్రహం తుది మెరుగులపై శిల్పికి పలు సూచనలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పనులు చకచకా జరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరుండి మరీ పనులను చేయిస్తున్నారు. ఇందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును నేడు (నవంబర్ 29న) స్వయంగా వెళ్లి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అంబర్‌పేటలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని త-యారు చేస్తుండగా అక్కడికి వెళ్లి విగ్రహ నిర్మాణ పనులను రేవంత్ రెడ్డి పరిశీలించారు. విగ్రహ తయారీ పనులపై శిల్పిని సీఎం అడిగి తెలుసుకున్నారు. విగ్రహం తుది మెరుగులపై శిల్పికి పలు సూచనలు కూడా చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుండగా డిసెంబర్ 9వ తేదీ వరకు కొనసాగించనున్నారు. అయితే డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా

- మిగతా 2లో...



## ఈసారైనా వస్తారా?

- తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణకు వచ్చే గెస్ట్ ఎవరు?
- డిసెంబర్ 9న సోనియాగాంధీ పుట్టిన రోజున తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు
- గాంధీ కుటుంబ సభ్యులతో ఆవిష్కరణ చేస్తే సెంటిమెంట్ వర్కవుట్!
- రాకుంటే ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు వెళ్తాయోనని నేతల ఆందోళన

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు గాంధీ ఫ్యామిలీ నుంచి ఎవరో ఒకరు హాజరయ్యేలా ఒత్తిడి తీసుకొస్తు న్నట్లు తెలు స్తోంది. పవర్‌లో

- మిగతా 2లో...

# కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదు

- సిద్దిపేట దీక్షా దివస్‌లో హరీశ్ రావు
- దొంగల్ని తిరిగి పార్టీలో చేర్చుకోమన్న హరీశ్‌రావు
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి తరం కాదు
- టీడీపీతో కూడా జై తెలంగాణ అనిపించామన్న హరీశ్!
- కాంగ్రెస్ పార్టీ జై తెలంగాణ అంటేనే పొత్తుకి ఒప్పుకున్నాం!
- పొత్తులో భాగంగా తన మంత్రిత్వ శాఖత్యాగం చేసిన శక్తి కేసీఆర్.
- ద కోయిల్యూషన్ ఇయర్ అనే పేరుతో ప్రణబ్ జీ పుస్తకం రాశారు
- జైతెలంగాణ అన్నవారిపై తుపాకీతో బయల్దేరిన నీ మరకను చెరపలేవు
- గిరిజనులుకొట్టిన దెబ్బకు లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రద్దు
- కొత్త ఉత్సాహంతో అందరం ముందుకు సాగుదాం.
- తెలంగాణ ఉద్యమస్ఫూర్తిని నిరంతరాయంగా కొనసాగిద్దాం!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నీకు ఏ శాఖ కావాలి అంటే నాకు తెలంగాణ శాఖ కావాలని కేసీఆర్ అడిగారు.నేను శాఖ కోసం, మంత్రి పదవి కోసం రాలేదు. తెలంగాణ కోసం వచ్చాం అని చెప్పిన ఒక నాయకుడు కేసీఆర్ అని భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఒక పుస్తకంలో రాశారు అని



తెలిపారు మాజీ మంత్రి హరీశ్ రావు.

**టీడీపీతో కూడా జైతెలంగాణ అనిపించింది కేసీఆర్**

సిద్దిపేట దీక్షా దివస్‌లో మాట్లాడిన హరీశ్ రావు తెలుగుదేశం పార్టీతో కూడా జై తెలంగాణ అనిపించింది కేసీఆర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అడ్డంకిగా ఉండి జై తెలంగాణ అంటలేదు. అప్పుడున్న రాజకీయఅవసరాలతో తెలుగుదేశం తో కూడా జైతెలంగాణ అనిపించింది కేసీఆర్.ఆనాడు మనతో పొత్తు పెట్టుకొని మేము తెలంగాణకు అనుకూలమని టీడీపీతో కేసీఆర్ తీర్మానం చేపించాడు. కాని, ఎన్నికలు అయిపోయాక టీడీపీ మాట మార్చిందన్నారు. కేసీఆర్ లేకపోతే



మిగతా 2వ పేజీలో...

## తప్పు దిద్దుకుంటే మంచిదే!

- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్
- ఫార్మా కంపెనీ ప్రతిపాదన రద్దు సరే!
- కేసులను సైతం ఉపసంహరించుకోవాలి
- ప్రజలకు బేషరతుగా క్షమాపణ తెలపాలి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు ప్రతీక లగచర్ల ఫార్మా కంపెనీ ప్రతిపాదన రద్దు సరే, లగచర్ల అమాయక లంబాడా దళిత బహుజన రైతులపై, మాజీ శాసనసభ్యుడు పట్నం నరేందర్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను కూడా ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేసిన

- మిగతా 2లో...



## దీక్షాదివస్‌పైన రేవంత్ కుట్ర!

- ప్రభుత్వ ఆదేశాల మేరకు వీధి దీపాలను ఆర్పి వేసిన అధికారులు
- కాంగ్రెస్‌కి మిగిలేది రానున్నవి ఇవే చీకటి రోజులు : కేటీఆర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీగా తెలంగాణ భవన్ కి నడుచుకుంటూ వస్తున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఇతర పార్టీ సీనియర్ నేతలు. చీకట్లోనే పాదయాత్రగా భవన్ వరకు నడుచుకుంటూ వస్తున్న నేతలు ఇది గతంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ కాలంలో ఆంధ్ర పాలక

- మిగతా 2లో...



## దూకుడే రేవంత్‌కు మొదటి మైనస్!

- హైడ్రాకు మొదట్లో ఎంతో హైప్
- ఇప్పుడున్న వ్యతిరేకత ఏంటో? అంతా వ్యూహాత్మక తప్పిదం!
- మెల్లగా క్రీజులో కుదురుకున్న తర్వాత సిక్సులు?
- రేవంత్ హిట్టింగ్ చేసే ప్రయత్నం చేసి ఎదురుదెబ్బలు?
- సరైన కసరత్తు లేకపోవడం వల్ల వివాదాల పాలు?నవ్వులపాలు?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తోంది. యువ ముఖ్యమంత్రి తాను తెలంగాణను ఎలా తీర్చిదిద్దాలనుకున్నారో? అలా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించారు. కాకపోతే ఆ ప్రయత్నాలకు సరైన కసరత్తు లేకుండా పోవడం వల్ల వివాదాల పాలయ్యారు. హైడ్రాకు మొదట్లోకు వచ్చిన హైప్ ఎంత ఇప్పుడు ఉన్న వ్యతిరేకత ఏంటో? అంచనా వేస్తే వ్యూహాత్మక తప్పిదం చేసినట్లుగా స్పష్టమైపోతుంది. అలాగే మూసీ విషయంలోనూ! ప్రభుత్వం ఏ పని చేపట్టాలన్నా దాని వల్ల నష్టపోయే ప్రజలు ఉంటారు. విస్తృత ప్రయోజనాల కోసం ఆ నష్టాన్ని కొంతమంది భరించాల్సిందే! అయితే ప్రభుత్వాల పని ఆ నష్టాన్ని కూడా భర్తీ చేయడం. ఓ పని చేసే ముందు మీకు నష్టం జరగదని మీరు చేసే త్యాగంవల్ల అంతా బాగు పడతా మని ఒప్పించాలి. మూసీ విషయంలో కానీ హైడ్రా విషయంలో కానీ అలా చేసే ప్రయత్నం చేయకుండా దూకుడుగా



- మిగతా 2లో...



## ఫుడ్ పాయిజన్ కుట్ర ఆర్ఎస్పీదే!

- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు
- నాణ్యతలో లోటు ఉంటే చర్యలు.
- ఆకస్మిక తనిఖీలో పొన్నం ప్రభాకర్
- గురుకుల బాట పేరుతో రాజకీయం
- ప్రభుత్వాన్ని బద్నామ్ చేసే ప్రయత్నం
- అంతా ఆర్ఎస్పీ కనుసన్నల్లోనే బండ్రు శోభారాణి
- ఫుడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

2లో

## ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు!

- సంక్రాంతి పండుగ నాటికి ఎన్నికల నోటిఫికేషన్
- 2వ వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రెండు నెలల్లో స్థానిక సంస్థల సమరంతో తెలంగాణ వేడెక్కె అవకాశం కనిపిస్తోంది. పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుద లకు సంబంధించి ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తివేతతో పాటు రిజర్వేషన్లలో మార్పులు చేర్పులపై వేగం పెంచినట్లు సమాచారం. మొత్తం మూడు ఫేజ్‌లలో పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ఇదివరకే ప్రకటించింది. అయితే తాజా సమాచారం ప్రకారం.. జనవరి 14వ తేదీన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తోంది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానిదే తుది నిర్ణయమని, సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్లు ఉంటాయని, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇదివరకే ప్రకటిం చింది. అలాగే శాసనసభ ఎన్నికల జాబితాల ఆధారంగా వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందించింది.




**ఏర్పాట్లలో అధికారులు**

పంచాయితీ ఎన్నికలు ఎప్పుడైనా ఉండవచ్చనే సంకేతాలు ఉండటంతో అధికార యంత్రాంగం ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేయగా తాజాగా కొత్త పేర్లను వార్డుల వారీగా సేకరిస్తున్నారు. మరోవైపు ఓటర్లకు సరిపడా బ్యాలెట్ పత్రాల ముద్రణ కోసం కసరత్తు మొదలుపెట్టారు. బ్యాలెట్ పేపర్ అధికారులే సరఫరా చేస్తుండగా, దానిపై

- మిగతా 2లో...

నీలగిరి వార్త
శనివారం
30- 11- 2024

# కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదు

**మొదటిపేజీ తరువాయి..**

నవంబర్ 29 లేదు. కేసీఆర్ లేకుంటే డిసెంబర్ 9 లేదు. కేసీఆర్ లేకపోతే జూన్ రెండు లేదు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు అన్నారు మాజీ మంత్రి హరీశ్‌రావు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాడట.నవంబర్ 29 రోజు అలుగు నూరు చౌరస్తాలో కేసీఆర్‌ను అరెస్టు చేసిన ఆనాటి ఆనవాళ్లు లేకుండా చేస్తావా? చెప్పాలన్నారు. ఖమ్మం జిల్లాలో 3రోజులు పెట్టిన ఆనవాళ్ళు లేకుండా చేస్తావా?డిసెంబర్ 9 నాటి తెలంగాణ రాష్ట్ర ప్రకటన ఆనవాలులేకుండా చేస్తావా? ఏ ఆనవాళ్లు లేకుండా చేస్తావు? రేవంత్ రెడ్డి? చెప్పాలన్నారు.జూన్ 2న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆనవాలు లేకుండా చేస్తావా? జై తెలంగాణ అన్న వారిపై తుపాకీ పట్టుకొని బయలుదేరిన నీ మరకను చెరపలేవు అది ఎప్పుడు నిన్ను వెంటాడుతూనే ఉంటుందన్నారు.కేసిఆర్ కీర్తిని నువ్వు తుడిచేయలేవు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ ఉంటారు. ప్రొఫెసర్ జయశంకర్ సారు పెళ్లి చేసుకోకుండా తెలంగాణ సాధన కోసమే వారి జీవితాన్ని త్యాగం చేశారు. తెలంగాణ కోసం నాయకుడు రాకపోతాడా అని ఎదురుచూశారు అన్నారు. అప్పుడే కేసీఆర్ గారు జై తెలంగాణ నినాదంతో బయలుదేరారు.2001 ఏప్రిల్ 27వ తేదీన జలదృశ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం మొదలు పెట్టారన్నారు. ఇదే సిద్దిపేట గడ్డ నుండి తను నమ్మిన దైవానికి దండం పెట్టుకొని జలదృశ్యానికి వెళ్లి అక్కడ పార్టీని ప్రకటించారు.2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తు పొత్తు పెట్టుకునే నాటికి తెలంగాణ ప్రాంతంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు.



**కాంగ్రెస్ పార్టీ జై తెలంగాణ అని అంటేనే పొత్తుకి ఒప్పుకున్నాం!**

కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ గవర్నమెంట్లో మంత్రి పదవి తీసుకోవాలంటే కామన్ మినిమం ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్రం ఇస్తామని రాస్తేనే ప్రభుత్వంలో చేరుతాము అని షరతు పెట్టిండు కేసీఆర్ అన్నారు. కామన్ మినిమం ప్రోగ్రాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని చెప్పిన తర్వాతే క్యాబినెట్లో చేరారు. సోనియా గాంధీ తరపున ఆనాటి కాంగ్రెస్ సీనియర్ లీడర్ ప్రణబ్ ముఖర్జీ కేసీఆర్ ని కలిశారు అన్నారు. ఆరోజు కేంద్ర ప్రభుత్వం పడిపోయే పరిస్థితి వస్తే పొత్తులో భాగంగా తన మంతృత్వ శాఖను కూడా త్యాగం చేశారు.'ద కోయిల్యూషన్ ఇయర్' అనే పేరుతో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పుస్తకం రాశారు. ఆ పుస్తకంలో వారు కేసీఆర్ గురించి గొప్పగా చెప్తారు. ఏ శాఖ మీకు కావాలి అనే ప్రణబ్ ముఖర్జీ గారు అడిగినప్పుడు నేను శాఖ కోసం రాలేదు మంత్రి పదవి కోసం రాలేదు నాకు కావాల్సింది తెలంగాణ రాష్ట్రం అని సమాధానం చెప్పారు అన్నారు. కెసిఆర్ లో తెలంగాణ రాష్ట్రం కోసం వారి నిబద్ధతను చూశాను అని రాశారు అన్నారు.ఈరోజు ఎవరెవడో కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ పనిచేయక పోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదా? చెప్పాలన్నారు.కామన్ మినిమం ప్రోగ్రాంలో పెట్టి 2004 నుండి 2009 వరకు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించకుండా ఇబ్బందులు పెట్టింది కాంగ్రెస్ రాజశేఖర్‌రెడ్డిని తెలంగాణ గురించి అసెంబ్లీలో అడిగితే 100 కోట్ల మంది ఒప్పుకుంటేనే తెలంగాణ ఇస్తామని ఎద్దేవా చేసేవారు. తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి ఇదేమైనా సిగరెట్ నా? బిర్యానీనా?అని అవహేళన చేసేవారన్నారు. ఇకపై హైదరాబాదుకు వెళ్లాలంటే పాస్పోర్ట్ వీసా కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలను కూడా రెచ్చగొట్టారు. టీఆర్ఎస్ పార్టీనిలేకుండా చేయాలని ఇక్కడ ఎమ్మెల్యేలను ప్రలోభాల గురి చేసి కాంగ్రెస్ పార్టీలో కల్పుతున్నారు. కేసీఆర్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసినా కాంగ్రెస్ పార్టీకి చలనం రాలేదు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులకు కూడా రాజీనామా చేశాం అన్నారు. డిసెంబర్ 24 నాడు దీక్షా శిబిరాన్ని సిద్దిపేటలో ప్రారంభిస్తే 1531 రోజులపాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగే వరకు దీక్ష శిబిరాన్ని కొనసాగించాము.దేశ స్వతంత్రం కోసం పోరాడిన సమర యోధులది ఎంత గొప్ప పాత్రనో? తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులది కూడా అంతే గొప్పపాత్ర అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 350 పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి మమ్మల్ని అణచివేయాలని చూశారు.ఇక్కడ ఉన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడు మీద వందల్లో కేసులు నమోదు అయ్యాయన్నారు.

**గిరిజనులుకొట్టిన దెబ్బకు లగిచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు రద్దు**

రాష్ట్రం ఉన్నంతకాలం కేసీఆర్ ఉంటారు. లగిచర్లలో గిరిజనులు కొట్టిన దెబ్బకు ఫార్మా కంపెనీ ఏర్పాటును రేవంత్ రెడ్డి రద్దు చేసుకున్నాడు.మెట్రో రైల్ రద్దు, ఫార్మాసిటీ రద్దు,ఇప్పుడు లగిచర్ల ఫార్మా కూడా రద్దు చేసుకున్నాడని అన్నారు.కొత్తఉత్సాహంతో అందరం ముందుకు సాగుదాం. తెలంగాణ ఉద్యమ స్పూర్తిని కొనసాగిద్దాం! జై తెలంగాణ అన్నారు.

# ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు!

**మొదటిపేజీ తరువాయి..**

గుర్తులు మాత్రం ప్రైవేటు ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో ముద్రిస్తారు.

**బ్యాలెట్ పత్రాల ముద్రణపై కసరత్తు**

బరిలో నలుగురు ఉన్నట్లు, అయిదుగురు, పది మంది ఉన్నట్లు, ఇలా గుర్తులతో ముందస్తుగానే ముద్రించుకొని సిద్ధంగా ఉంచాలా? లేక అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తేలాక ముద్రించాలా అనే దానిపై ఉన్నతస్థాయిలో చర్చలు జరుగుతుండటంతో ఆ ఆదేశాల కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు. అప్పటి వరకు అందుబాటులో ఉన్న ప్రింటింగ్ ప్రెస్‌ల వివరాలను తీసుకుంటున్నారు. బ్యాలెట్ బాక్సులకు మరమ్మతులు చేసేందుకు మండలాల్లో నిల్వ ఉంచిన బాక్సులను జిల్లా కేంద్రానికి తెప్పిస్తున్నారు. మొత్తానికి అన్ని ఏర్పాట్లు చేస్తుండటంతో ఎన్నికలు ఎప్పుడుంటాయనే దానిపై అందరి దృష్టి పడింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 1200 ఓటర్ల వరకు ఒక కేంద్రం ఉండగా, అదే పంచాయతీకి వచ్చే సరికి వంద ఓటర్ల కంటే తక్కువగా ఉన్నా ఆ వార్డుకు పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉంచాలి. అందుకే సిబ్బంది ఎక్కువగా అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని పలుచోట్ల మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వానికి ఇంతకు ముందే ప్రతిపాదనలు పంపించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలపై ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నామని అధికారులు అంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉంటామని తెలిపారు. గత ఫిబ్రవరి 1వ తేదీతో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎన్ని కలు వాయిదా పడ్డాయి. మళ్లీ జూన్‌లో పంచాయితీ ఎన్నికలు ఉంటాయని అనుకుంటే కులగణన చేస్తు న్న నేపథ్యంలో ఎన్నికలు మరింత ఆలస్యమయ్యాయి.

# ఈసారైనా వస్తారా?

**మొదటిపేజీ తరువాయి..**

ఉన్నాం. ప్రతీ కార్యక్రమం దద్దరిల్లిపోవాల్సిందే. అందుకు తగ్గట్లుగా అధిష్టానం నుంచి అతిథి వస్తే క్యాడర్‌కు పూనకాలే అని ప్లాన్ చేస్తోందట కాంగ్రెస్ సర్కార్. ఆహ్వానించాం కానీ అగ్రనేతలు వస్తారో రారో? అని డౌట్ పడుతున్నారని తెలుస్తోంది. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు ఎవరూ రాలే! ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు అయినా గాంధీ ఫ్యామిలీ నుంచి ఎవరైనా వస్తారా? రారా? అని ఎదురుచూస్తున్నారట లీడర్లు. సోనియా, రాహుల్‌కు వీలుకాకపోతే ప్రియాంక గాంధీ వచ్చినా క్యాడర్‌లో ఫుల్ జోష్ వస్తుందని అనుకుంటు న్నారట. ఇంతకీ తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు వచ్చే గెస్ట్ ఎవరు?

**గాంధీ కుటుంబసభ్యులతో ఆవిష్కరణ జేస్తే**

రేవంత్ సర్కార్ డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అంటే 10 12 రోజుల్లోనే ప్రోగ్రామ్ ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, లేకపోతే రాహుల్ గాంధీలతో ఆవిష్కరింపజేయాలని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ సహా ఏఐసీసీ ముఖ్యనేతలందరినీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 9న సోనియా గాంధీ పుట్టిన రోజు కావడం, అదే రోజు తెలంగాణ ఏర్పాటుపై ప్రకటన రావడంతో ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా గాంధీ కుటుంబం సభ్యులతో ఆవిష్కరింపజేస్తే సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

**రాకుంటే... నేతల ఆందోళన**

ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సోనియా గాంధీ వస్తారా? రారా?అని కాంగ్రెస్ నేతలు ఎదురు చూస్తున్నారట. సోనియా గాంధీ రాకపోయినా కనీసం రాహుల్ గాంధీ లేదంటే ప్రియాంక గాంధీ అయినా వస్తే బాగుంటుందని అనుకుంటున్నారట. వయనాడ్ నుంచి భారీ మెజార్టీతో గెలిచిన ప్రియాంక వచ్చినా క్యాడర్‌లో జోష్ వస్తుందని భావిస్తున్నారట. ఒకవేళ ఈ సారి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కూడా గాంధీ కుటుంబ సభ్యులు ఎవరూ రాకపోతే పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు వెళ్తాయోనని ఆందోళన చెందుతున్నారట కాంగ్రెస్ నేతలు. అందుకే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు గాంధీ ఫ్యామిలీ నుంచి ఎవరో ఒకరు హాజరయ్యేలా ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలుస్తోంది. మరి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు అధిష్టానం పెద్దలు వస్తారో?రారో?వస్తే ఏ అగ్రనేత రాబోతున్నారో? తెలియాలంటే డిసెంబర్ 9వరకు వెయిట్ చేయాల్సిందే!

# తప్పు దిద్దుకుంటే మంచిదే!

**మొదటిపేజీ తరువాయి..**

తప్పుకు బేషరతుగా ప్రజలకు క్షమాపణ తెలపాలన్నారు. ముఖ్యమంత్రి గారి దుందుడుకు స్వభావం, అనాలోచిత వ్యాపార దృక్కోణ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు ప్రతీక లగచర్ల ఫార్మా కంపెనీ ప్రతిపాదన ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకోసం,ముందుచూపుతో ఆలోచించించాలి!ఫార్మా సిటీని రద్దుచేస్తూ ఫార్మా విలేజ్ ప్రతిపాదన తేవడమే మూర?త్వం దానికి తోడు ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వాళ్లపై దాష్టీకానికి పాల్పడి వాళ్ళ జీవనాధారమైన భూములు లాక్కోవడం మరింత నేరమని భవిష్యత్తులో ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడొద్దని కోరుకుంటున్నామని శ్రవణ్ తన ప్రకటనలో తెలియజేశారు.

# ఫుడ్ పాయిజన్ కుట్ర ఆర్ఎస్పీదే!

- మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు
- నాణ్యతలో లోటు ఉంటే చర్యలు.
- ఆకస్మిక తనిఖీలో పొన్నం ప్రభాకర్
- గురుకుల బాట పేరుతో రాజకీయం
- ప్రభుత్వాన్నిబద్నామ్ చేసేప్రయత్నం
- అంతా ఆర్ఎస్పీ కనుసన్నల్లోనే బండ్రు శోభారాణి
- ఫుడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ప్రభుత్వపాఠశాలలు,వసతి గృహాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు రాష్ట్రంలో పొలిటికల్ గా వేడిని రాజేస్తున్నాయి. ఈ విషయంలో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటలతూటాలు పేలుతున్న విషయం తెలిసిందే! ఈ క్రమంలోనే మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. వరుస ఫుడ్ పాయిజన్ ఘటన వెనుక కుట్ర దాగి ఉందంటూ కామెంట్ చేశారు. ఆ కుట్రలు ఎవరు చేశారనే విషయాన్ని త్వరలోనే బయట పెడతామని అన్నారు. ఒకవేళ కుట్రదారుల వెనుక అధికారులుంటే వారిని ఉద్యోగంనుంచి నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఫుడ్ పాయిజన్ ఘటన వెనుక ఓ రాజకీయ పార్టీ ఉందని తమకు అనుమానంగా ఉందని తెలిపారు. మరోవైపు గురుకులాల మీద పాలిటిక్స్ చేయొద్దని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**నాణ్యతలో లోటు ఉంటే చర్యలు**

సిద్దిపేట పట్టణంలోని డబుల్ బెడ్రూం నివాసాల వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాల ఆవరణలో పాఠశాల గ్రౌండ్, వంటగది, బాత్ రూమ్లను పరిశీలించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే 50 శాతం రెంట్లు పూర్తి చేశామని యజమానులు భవనంలో పెండింగ్ పనులు ఏంలేకుండా చూసుకోవాలని సూచించారు.వంటచేస్తున్న సిబ్బంది తో మాట్లాడి అన్నం కూరలను పరిశీలించారు. ఎక్కడా లోపం లేకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. ఆహార నాణ్యత లో లోటు ఉంటే చర్యలు తప్పవని మంత్రి అధికారులను హెచ్చరించారు. అనంతరం తరగతి గదిలో





విద్యార్థులతోమాట్లాడారు. విద్యాబోధన ఎలా ఉందని, ఆహారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాల్లో డీఎంహెచ్ వో, డీఆర్డీవో, డీపీఓ, స్థానిక పంచాయతీ సెక్రటరీ లతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి 15 రోజులకు ఒకసారి విజిట్ చేయాలని ఆదేశించారు.

**గురుకుల బాట పేరుతో రాజకీయం**

గురుకుల పాఠశాలల్లో సమస్యలు సృష్టించిన బీఆర్ఎస్ పార్టీ తన కుట్రలో భాగంగానే గురుకుల బాట పేరుతో ప్రభుత్వాన్ని బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. గురువారం నాడు గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో గురుకుల బాట చేస్తామని బీఆర్ఎస్ చెబుతుందని ఏ ముఖం పెట్టుకుని ఆర్ఎస్పీ గురుకులాలకు వెళతారని కవ్వంపల్లి ప్రశ్నించారు. గురుకులాల సెక్రటరీగా ఆర్ఎస్పీ ఎనిమిదేండ్ల కాలంలోనూ ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయన్న సంగతి మరువరాదని న్నారు. గురుకులాలకు సొంత భవనాలు కట్టకుండా, తన అనుయాయుల భవనాలను తీసుకున్నాడని, పెద్ద ఎత్తున గురుకులాల్లో ఆర్ఎస్పీ అక్రమాలకు పాల్పడ్డాడన్న ఆరోపణలు ఉన్నాయన్నారు. ఆర్ఎస్ పీ గత ప్రభుత్వ కాలంలో ఏనాడు కూడా డైట్ చార్జీలుపెంచాలని అడుగలేదని గురుకుల వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని ఆర్ఎస్పీ చెలరేగిపోయాడ ని న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల డైట్ చార్జీలను పెంచి, ఒక్కో సమస్యను పరిష్కరించే క్రమంలో గురుకులాల బాట పేరుతో రాజకీయం చేస్తున్నాడని విమర్శించారు.

అంతా ఆర్ఎస్పీ కనుసన్నల్లోనే : బండ్రు శోభారాణి

గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వెనుక బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్ర ఉందని కాంగ్రెస్ నాయకురాలు బండ్రు శోభారాణి ఆరోపించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కనుసన్నలలోనే హాస్టళ్లలో కుట్రలు జరుగుతున్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్పీ తన స్వేరో నెట్ వర్క్తో గురుకులాల్లో సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర దర్యాప్తు జరిపించి నిజాలు బహిర్గతం చేయాలని కోరారు. లేకుంటే అమాయక విద్యార్థులు వారి కుట్రలకు బలయ్యే ప్రమాదముందన్నారు.

**ఫుడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం**

పాఠశాలలు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్కూళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటుకు నిర్ణయించింది. విద్యా సంస్థల్లో స్కూల్ హెడ్ మాస్టర్, గురుకుల్లాలో వార్డెన్తో పాటు మరో ఇద్దరు ఈ కమిటీలో ఉంటారు. వీరు ప్రతిరోజూ వంట చేయడానికి ముందు స్టోర్ రూం,కిచెన్ ను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అలాగే వంటకాలను రుచి చూసి నాణ్యతను నిర్ధారించాలని పేర్కొంది. ఆ తర్వాతే పిల్లలకు ఆహారం పెట్టాలని ఉత్తర్వుల్లో తెలిపింది. అలాగే ఆహార పదార్థాల ఫోటోలను ఉన్నతాధికారులకు పంపించాలని ప్రభుత్వం నియమనిబంధలను పెట్టింది. రాష్ట్రంలో కొన్ని రోజుల నుంచి వివిధ విద్యా సంస్థలు, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అవుతుండటం గమనార్హం. ఇటీవలే ఓ విద్యార్థి కూడా మృతి చెందాడు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమై ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని అధికారులకు ప్రభుత్వం సూచించింది. ఆహార పదార్థాలకు సంబంధించి నాణ్యమైన, పౌష్టికమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపింది. 2011 నుంచి ఈ కమిటీలు ఉన్నాయి. మరోవైపు విద్యాశాఖ కార్యదర్శి, ఇతర అధికారులు స్కూళ్లు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు సందర్శించి అక్కడ మధ్యాహ్నం భోజనం వడ్డించే తీరు, మిగతా అంశాలను పరిశీలించారు. అనంతరం నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నారు.

# పోటు ప్రసాద్ అజరామరుడు

- ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్పూర్తి
- ఇబ్బందులకు ఎదురెళ్లిన ధీశాలి
- ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు
- పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు
- విలపించిన అజయ్, పాకాలపాటి, సహా వక్తలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :**

త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదంగా పోటు ప్రసాద్ నిలిచారని కమ్యూనిస్టు ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో ప్రసాద్ అలా పనిచేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం నిస్సేజంలో ఉన్నప్పుడు ఒక స్పూర్తిని రగిల్చిన అమరుడు ప్రసాద్ అన్నారు. చాలా మంది కమ్యూనిస్టుగా జీవించాలని ఆశపడేలా, తాపత్రయపడేలా ప్రసాద్ జీవితం సాగిందని కూనంనేని తెలిపారు. ఇబ్బందులకు ఎదురెళ్లడమే ఆ కుటుంబానికి తెలుసని ఒక సంపన్న కుటుంబంలో జన్మించి పేదల కోసం అష్ట కష్టాలు పడిన ఒక త్యాగమయ కుటుంబం పోటు ప్రసాద్ దన్నారు. నాయనమ్మ ఎర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పోరాట వారసుడిగా పోటు ప్రసాద్ విద్యార్థి, ట్రేడ్ యూనియన్ రంగాలలో పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఏ పని అప్పగించినా పట్టుదలతో, కసితో పనిచేసి విజయాన్ని సాధించేవాడని సమకాలిన రాజకీయాలలో సైద్ధాంతిక అవగాహన కలిగి సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన అతి కొద్ది మందిలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. నాటి విద్యార్థి ఉద్యమం నుండి నుంచి విద్యుత్ ఉద్యమం, ఇందిరా పార్కు స్వాధీన ఉద్యమం వరకు పోరాటంలో ముందు నిలిచేవారని లాఠీ దెబ్బలైనా తిన్నాడు కాని వెనుతిరగలేదని కూనంనేని తెలిపారు. 2007లో భూ పోరాటాల సందర్భంగా ఖమ్మంజిల్లాలో ప్రసాద్ నిర్వహించిన పాత్ర చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ప్రసాద్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని కాని ప్రసాద్ వేసిన పాదులు పెరిగి వికాసిస్తుండడంతో కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా చేసినందుకు సంతోషం కలుగుతుందన్నారు. ప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని కూనంనేని పిలుపునిచ్చారు.

మమత సంస్థలకు అంకురార్పణ చేసిన పోటు: పువ్వాడ అజయ్

దినదిన ప్రవర్ధమానమై దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సంస్థలుగా కీర్తి గడించిన మమత సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ చేసినవాడు పోటు ప్రసాద్ అని రాష్ట్ర మాజీ మంత్రి పోటు ప్రసాద్ స్నేహితుడు పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. తన సోదరుడు ఉదయ్కుమార్, పోటు ప్రసాద్లు కలిసి ప్రతిభ ప్రజ్ఞ కళాశాలలను స్థాపించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ మా సోదరుడు ఉదయ్కుమార్ మాకెంతో పోటు ప్రసాద్ కూడా అంతేనని తెలిపారు. 42 సంవత్సరాలుగా ఒక జట్టుగా పనిచేశామని మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావు ప్రసాద్ మరణం తట్టుకోలేక తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని అది ప్రసాద్ మా కుటుంబానికి ఉన్న అనుబంధమన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమంపై అవగాహన కలిగిన పోటు ప్రసాద్ కమ్యూనిస్టు పార్టీ సారథ్య బాధ్యతలు తీసుకున్నప్పుడు తామెంతో గర్వపడ్డామని సంతోషంతో ఇక కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం తథ్యమనుకుంటున్న సమయంలో ఆయన మరణం అత్యంత బాధాకరమన్నారు. ప్రసాద్ను మననం చేసుకుంటూ అజయ్కుమార్ వేదికపైనే బోరున విలపించారు. పోటు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటామని, ఉద్యమానికి తమ నిరంతర సహకారం కొనసాగుతుందని అజయ్కుమార్ తెలిపారు.

**సంపూర్ణ కమ్యూనిస్టు ప్రసాద్ : తమ్మినేని**

విద్యార్థి ఉద్యమం నుంచి నిన్న మొన్నటి వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించిన పోటు ప్రసాద్ జీవితాన్ని పరిశీలిస్తే ఆయన ఒక సంపూర్ణ మానవుడని అన్నింటికి మించి సంపూర్ణ కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కష్ట కాలంలో కమ్యూనిస్టుకు దన్నుగా నిలిచి ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన వ్యక్తులలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. పోటు




ప్రసాద్ సంతాప సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లోనే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. ఒక పక్క బలహీనపడుతూ మరో పక్క అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ లాంటి వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. కమ్యూనిస్టుల ఎజెండా లేని దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమే అవుతుందని ఆయన తెలిపారు. సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన గొప్ప మానవతా వాది పోటు ప్రసాద్ అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు.

**ప్రసాద్ అనుబంధం మరువలేనిది : పాయం**

పోటు ప్రసాద్ తో తన అనుబంధం మరువలేనిదని ఉద్యమ స్రవంతిలోకి తనను తీసుకు రావడంలో ఆయన అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సంతాప సభలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పోటు ప్రసాద్ తన అనుబంధం కొనసాగుతుందని నిజాయితీకి నిలువుటద్దమన్నారు. కార్యశీలత, ప్రణాళిక తదితర విషయాలు ప్రతి ఒక్కరూ పోటు ప్రసాద్ నుంచి నేర్చుకోవాలని పాయం సూచించారు. ఆయన మరణం సమకాలిన రాజకీయాలకు తీరని లోటని పాయం నివాళులర్పించారు.

**నిబద్ధత గల కమ్యూనిస్టు : మువ్వా**

పోటు ప్రసాద్ అత్యంత నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని కడ వరకు సత్యశీలతతో జీవించారని నీటి పారుదల, అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు తెలిపారు. పోటు ప్రసాద్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీపరుడిగా, కార్యదర్శుడిగా పోటు ప్రసాద్ పేరొందారని విజయ్బాబు తెలిపారు. ఆయన మరణం ఖమ్మంజిల్లా రాజకీయాలకు ప్రత్యేకించి పేదల పోరాటాలకు తీరని లోటన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టిడిపి జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎంఎల్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి ఎస్కో సాబీర్పాషా, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, పలు జిల్లాల కార్యదర్శులు, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రసాద్ తనయుడు సాత్విక్, సోదరి పోటు కళావతి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ బాధ్యులు రామకృష్ణ, పుట్టా లక్ష్మణ్, ఆరికె తదితరులు ప్రసంగించారు.

# హమ్మ.. రేవంతూ!

**మొదటిపేజీ తరువాయి..**

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా విగ్రహరూపంపై తీవ్ర చర్చనడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం లో మాజీ సీఎం కేసీఆర్ రాచరికపు ఆనవాళ్లను పూర్తిగా తుడిచేస్తా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు సర్వత్రా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే! అందులో భాగంగానే టీఎస్‌గా ఉన్న తెలంగాణ షార్ట్ ఫామ్‌ను టీజీగా రేవంత్ రెడ్డి సర్కార్ మార్చేసింది. తెలంగాణ రాజముద్ర తో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా మార్చేస్తామంటూ గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందుకు సంబంధించి నిపుణులతో ప్రత్యేక డిజైన్లు వేయించారు కూడా. అయితే అందులో ఇంకా దేన్ని కూడా ఫైనల్ చేయలేదు. మరోవైపు ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహ రూపంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేయటం తెలిసిందే! తెలంగాణ తల్లి విగ్రహానికి బంగారు కిరీటం, మెడలో బంగారునగలు ,నడుముకు వడ్డాణం ఇలా ఆమెను ఓ రాణిగా చిత్రీకరించారని అందులో కూడా రాచరికపు ఆనవాళ్లు కనిపిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కాగా తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాంటి ఎందరో వీర వనితలు ఉన్నారని ఆమె విగ్రహాన్ని చూస్తే మన తల్లిలాగా అనిపించాలంటూ అభిప్రాయపడ్డారు. ఆ మాటలకు తగ్గట్టుగానే ప్రస్తుతం తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేయిస్తున్నట్టు వార్తలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లోనూ.. తెలంగాణ తల్లి విగ్రహానికి ఎలాంటి కిరీటాలు లేకుండా సాధారణ మహిళగా కనిపిస్తోంది. ఓ చేతిలో మాత్రం చెరుకుగడ కనిపిస్తుండగా మరో చేయి మాత్రం అభయం ఇస్తున్నట్టు గా ఉంది. కొంగు నడుమున చుట్టి అచ్చంగా తెలంగాణ వీర వనితకు రూపంగా విగ్రహం కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ కార్యాలయంలో కనిపించిన విగ్రహాన్ని పోలినట్టుగానే ఇది కూడా కనిపిస్తోంది. అయితే ఆరోజు కనిపించిన విగ్రహానికి పార్టీ జెండాకు ఉన్న మూడు రంగులు వేయగా ఇప్పుడు కొత్త విగ్రహానికి ఎలాంటి రంగులు వేస్తారన్నది ఆసక్తికర చర్చ నడుస్తోంది. అయితే ఆ విగ్రహమే ఫైనలా? లేకపోతే వేరే ఇంకేమైనా మార్పులు చేశారా? అన్నది డిసెంబర్ 09 రోజున తెలుస్తుంది.

# దీక్షాదివస్‌పైన రేవంత్ కుట్ర!

**మొదటిపేజీ తరువాయి..**

వర్గాలు చేసిన కుట్రలను గుర్తు చేస్తున్నాయి ఈరోజు దీక్షా దివస్‌కి వస్తున్నస్పందనని చూసితట్టుకోలేకనే రేవంత్ ప్రభుత్వం ఈ నీచపు కుట్రలు చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ కి మిగిలేది రానున్నది ఇవే చీకటి రోజులని కేటీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు శనివారం 30-11-2024 03



# గొడవలకు అడ్డాగా మారిన గ్లోబల్ జీనియస్ కాలేజీని సీజ్ చేయాలి

**రాత్రి 7 గంటల వరకు క్లాసులు నిర్వహించడం దారుణం**

**ఫీజుల వసూల్లే తప్ప మౌలిక వసతులు కల్పించని యాజమాన్యం**



నందవరం నీలగిరి వార్త (29 నవంబర్)

పట్టణంలోనే తహసిల్దార్ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తాహసిల్దార్ వీరభద్ర గౌడ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ రఘు ఖాజా అఫ్రిదీ రవి మాట్లాడుతూ పట్టణంలో గాంధీ నగర్ లో ఉన్నటువంటి గ్లోబల్ జీనియస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు యాజమాన్యం పర్యవేక్షణ క్రమశిక్షణ లేక గొడవలతో సతమతం అవుతూ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కుతున్నారని యాజమాన్యం ఇవేమీ పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరించి ఫీజులు మాత్రం ముక్కు పిండి వసూలు చేస్తూ క్లాసులు మాత్రం రాత్రి 7 గంటల వరకు నిర్వహిస్తు విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని అలాగే విద్యార్థులకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా కనీసం సైకిళ్లు ఆపడానికి పార్కింగ్ ప్లేస్ లేక గ్రౌండ్ లేక అలాగే ల్యాబ్స్ కూడా సరిగా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు అర్హత లేని లెక్చరర్స్ తో బోధన చేయిస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటనే వారు వాపోయారు ఇకనైనా అధికారులు స్పందించి యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీరేంద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీ కార్యక్రమం

**దోర్నాల మండలం టిడిపి కన్వీనర్ ఏరువ.మల్లికార్జున్ రెడ్డి. టి. ఎన్. టి. యు. సి.ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి.**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 29.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలో ఒకరోజు ముందు గానే పింఛన్ పంపిణీ కార్యక్రమం శనివారం జరుగుతుందని, మండల టిడిపి కన్వీనర్. ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, టి.ఎన్.టి. యు.సి ..ప్రధాన కార్యదర్శి. బట్టు. సుధాకర్ రెడ్డి లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏరువ. మల్లికార్జున్ రెడ్డి, బట్టు. సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ఒకరోజు ముందుగానే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిం చేస్తున్నారన్నారు. శనివారం ఉదయం 7 గం టలకు ఎన్టీ ఆర్ భరోసా పింఛన్లు అధికారులు మీ ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేస్తారని అన్నారు. ఏ ప్రభుత్వము చేయలేని పింఛన్ పంపిణీ, ఒకరోజు ముందు గానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం,ఒక కూటమి ప్రభుత్వ%శీ% పంపిణీ చేస్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా. చంద్రబాబు నాయుడు కు దక్కిందన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమంలో ముందుకు నడుపుతున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబుకు, నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉండి అనేక కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటారని, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపించడం లో అందరికన్నా ముందే ఉంటారని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేట్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె.సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిజాంసాగర్ నుంచి బదిలీపై లింగంపేట్ కు వచ్చినట్టు తెలిపారు.

గతంలో లింగంపేట్ ఎస్సై గా పనిచేసిన అరుణ్ కుమార్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుపడడం గమనార్హం. లింగంపేట్ ఎస్సై పోస్ట్ కాళీ అయింది ఆయన స్థానంలో నిజాంసాగర్ ఎస్సైగా కె. సుధాకర్ విధులు నిర్వహించి. అనంతరం లింగంపేట్ ఎస్సైగా సుధాకర్ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తరతరాల వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ కి ఏఎస్సై ప్రకాష్ నాయక్ సిబ్బంది స్వాగతం పలికారు.

# మధ్యాహ్న భోజన బియ్యంలో పురుగులు ప్రత్యక్షం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తినాలంటేనే విద్యార్థులు భయపడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. భోజనానికి ఉపయోగించే బియ్యంలో పురుగులు రావడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనానికి సంబంధించిన బియ్యంలో తెల్లటి పురుగులు కనిపించడంతో టీచర్లు, విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా బియ్యంలో పురుగులు వచ్చింది నిజమేనన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ కు తరలిస్తున్నట్టు తెలిపారు.



# కామారెడ్డి జిల్లా కేంద్రంలో దీక్ష దివాస్ కార్యక్రమం










కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య కన్వెన్షన్ హాల్ లో దీక్ష దివాస్ కార్యక్రమానికి ఇంచార్జ్ గా వచ్చిన మాజీ ఐపీఎస్ ఆఫీసర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జాజల సురేందర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యం.కె. ముజీబోద్దీన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్లు ధాఫెదర్ శోభ - రాజు మరియు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల, కార్యకర్తల సమక్షంలో దీక్ష దివస్ కార్యక్రమం అంగరంగ వైభవంగా సభ నిర్వహించారు. దీక్ష దివాస్ సమావేశానికి ముందుగా బయలుదేరిన ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, గంప గోవర్ధన్, జాజల సురేందర్, యం.కె. ముజిబోద్దీన్, ధాఫెదర్ శోభ- రాజు మరియు నాయకులు కార్యకర్తలు ర్యాలీ గా వచ్చి ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సత్య కన్వెన్షన్ హాల్ లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం కెసిఆర్ అప్పటి కేంద్ర ప్రభుత్వం, సీమాంధ్రులతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం గురించి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.

# ఎర్ర జెండా పోరాటంతో లగచర్లలో భూసేకరణ రద్దు






**భూసేకరణ ప్రతిపాదన వెనక్కి తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎర్ర జెండా రోజులు మళ్లీ వచ్చాయి.**

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భారీ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఎర్ర జెండా పోరాటాల ఫలితంగా రేవంత్ ప్రభుత్వం భూసేకరణను లగచర్ల లో వెనక్కి తీసుకుంటూ నోటిఫికేషన్ ఇచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లగచర్ల గ్రామంలో గిరిజన రైతుల భూములను ఫార్మా కంపెనీల కోసం బలవంతంగా తీసుకోవడానికి వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాటం చేశారని ఆ పోరాటాలను అంచివేస్తూ దొరికిన వారిని దొరికినట్లు అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన సందర్భంగా ఎర్ర జెండా పార్టీలు కదిలి ఆ గ్రామాలలో పర్యటించాయని ప్రభుత్వం వామపక్ష పార్టీలకు అనుమతి ఇవ్వాలని కోరామని అనుమతి ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని చేసిన హెచ్చరికల మూలంగా ప్రభుత్వం లగచర్ల లో వామపక్ష పార్టీల పర్యటనకు అనుమతి ఇచ్చిందన్నారు. స్వేచ్ఛను ప్రజలకు అందిస్తారని చెప్పి నేడు మాత్రం కెసిఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులనుఅక్రమంగా అరెస్టు చేస్తూ వారిపై కేసులు పెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న నేటికీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా,వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000, మహిళలకు 2500, పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేటలో పెద్ద ఎత్తున హాజరైన సిపిఎం పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో జరిగే అనేక ప్రజా ఉద్యమాలలో జిల్లా ప్రజానీకం అత్యంత ఉత్సావంతంగా పాల్గొనాలని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు

కుడకుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి కొత్త బస్టాండ్ మీదిగా శంకర్ విలాస్ సెంటర్, పాత వ్యవసాయ మార్కెట్, పోస్ట్ ఆఫీస్ మీదుగా గాంధీ పార్కువరకు ప్రజా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా ప్రదర్శనలో విచిత్ర వేషాలు, రైతు వేషాలు, డప్పు కళాకారుల విన్యాసం, కోలాట ప్రదర్శనలు, ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు చూపరులకు, ప్రజలకు విశ్లేషంగా ఆకట్టుకున్నాయి. మూడవ జిల్లా మహాసభ సందర్భంగా మూడు పెద్ద జెండాలను ప్రదర్శన ముందు వుంచారు. ఈ సందర్భంగా సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామానికి చెందిన పది కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సమక్షంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల్లో చేరారు. వారికి ఆయన జండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవితదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్టులందరికీ 10 లక్షల జీవిత బీమా కల్పించాలి

**టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని.**

**నిర్మల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా చౌహాన్ సుదర్శన్ , ప్రధాన కార్యదర్శిగా జి సురేష్ , కోశాధికారిగా సిహెచ్ నరసయ్య తో పాటు 10మందితో జిల్లా కార్యవర్గం ఎన్నిక.**

**చిన్న పత్రికల బలోపేతానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉద్యోగ నిర్వహణలో ప్రతినిత్యం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న పాత్రికేయుల కోసం 10 లక్షల రూపాయల జీవిత బీమా సదుపాయం కల్పించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ నిర్మల్ జిల్లా జర్నలిస్టుల కమిటీ సమావేశం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని మాట్లాడుతూ, ప్రతి నిత్యం సమస్యలతో సహజీవనం చేస్తూ ప్రజా సమస్యల పట్ల పరిష్కారానికి ప్రయత్నిస్తున్న జర్నలిస్టుల రక్షణ కోసం 10 లక్షల రూపాయల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించి జర్నలిస్టులను ఆదుకోవాలని, అలాగే దాడులకు గురవుతున్న జర్నలిస్టుల రక్షణ కోసం జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ రూపొందించి అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు, వేధింపులు, తప్పుడు కేసుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ చట్టం తీసుకురావాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల కీలక ప్రసంగం చేశారు. సంస్థ యొక్క లక్ష్యాలు, విధి విధానాలను సభ్యులకు వివరించారు.సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు చింతలపల్లి బాపురెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జి నరేష్, ఉపాధ్యక్షులు డి రాజేందర్ తదితరులు హాజరయ్యారు.

ప్రధాన డిమాండ్లు:

చిన్న పత్రికలను తక్షణమే గుర్తించి, వాటిని ఎమ్పానెల్‌మెంట్‌లో చేర్చాలని కోరారు.సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి.జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు.మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని సూచించారు.జిల్లా కార్యవర్గం అధ్యక్షుడు చౌహాన్ సుదర్శన్, ఉపాధ్యక్షులు: టి రాజేందర్, జే హనుమాన్లు, టీ ఫణిందర్, ప్రధాన కార్యదర్శిగా జి సురేష్, సంయుక్త కార్యదర్శి గా టీ మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కే సూర్యకాంత్, కోశాధికారిగా కార్యవర్గ సభ్యులుగా షేక్ కాజా మోహినుద్దీన్ , ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సద్దన గ్రామానికి చెందిన వీణ-వాణికి ఆసుపత్రి నిమిత్తం మెదక్ ఎంపీ చొరవతో 60 వేల రూ. చెక్కు అందజేత



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 29:**
మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో వీణ-వాణి అనారోగ్య కారణంగా తీవ్ర అస్వస్థతకు దీర్ఘకాల చికిత్స చేయాలని డాక్టర్లు సూచించారు.ఆసుపత్రిలో ఖర్చులు స్థాయికి మించి అవ్వడంతో ప్రభుత్వం నుండి సహాయం అందించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్ రావు ని కలిసి అనారోగ్య సమస్యలపై పూర్తి సమాచారం అందించ డం వల్ల వారు సానుకూలంగా స్పందించి రూపాయలు 60 వేల చెక్కును మంజూరు చేయించారు.ఇట్టి చెక్ ను వారి ఇంటి వద్దకు వెళ్లి అనిల్ కుమార్ కు బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు భైండ్ల సత్య నారాయణ,ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్,ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,మండల అధ్యక్షులు బికొండ రాములు,రంజిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి నీలగిరి న్యూస్:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ఉత్తర తెలంగాణ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం కార్తీక మాసం శుక్రవారంను పురస్కరించుకొని న సమో కార్తీక మాస న దేవం కేశవాత్పరం నచ వేదాహ సమం శాస్త్రంన తీర్థం గంగా యాస్థమం అని స్కంద పురాణం లో పేర్కొనబడినది. అంటే కార్తీక మాసమునకు సమానమైన మాసం లేదు శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థం లేదు అని అర్థం. శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. కావున మాస శివరాత్రిని దేవాలయంలో విశేషంగా నంది పూజ నిర్వహించి కార్తీకదీపం మరియు స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకము నిర్వహించి అఖండ బిల్వార్చన గావించడం జరిగింది భద్రకాళి మాతకు విశేషంగా కుంకుమార్చన నిర్వహించి విశేష పుష్పార్చన వివిధ రకాల పుష్పాలచే అమ్మవారికి సహస్రనామార్చన గావించడం జరిగింది లోక కళ్యాణార్థం స్థానిక మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం దేవాలయ అభివృద్ధి పనుల్లో భాగంగా 10 లక్షల వ్యయంతో శ్రీ వీరభద్ర స్వామి వారి కొండపైకి మెట్ల మార్గాన్ని నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో దేవాలయం ఉప ప్రధానార్చకులు రాజయ్య గారు ముఖ్య అర్చకులు రాంబాబు గారు మరియు అర్చకులు సిబ్బంది దేవాలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## మెదక్ ఎంపీ చొరవతో 60 వేల రూ. చెక్కు అందజేత



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 29:**
మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసి హవేలీ ఘనపూర్ మండలంలోని సర్దన గ్రామంలో వీణ-వాణి అనారోగ్య కారణంగా తీవ్ర అస్వస్థతకు దీర్ఘకాల చికిత్స చేయాలని డాక్టర్లు సూచించారు.ఆసుపత్రిలో ఖర్చులు స్థాయికి మించి అవ్వడంతో ప్రభుత్వం నుండి సహాయం అందించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్ రావు ని కలిసి అనారోగ్య సమస్యలపై పూర్తి సమాచారం అందించ డం వల్ల వారు సానుకూలంగా స్పందించి రూపాయలు 60 వేల చెక్కును మంజూరు చేయించారు.ఇట్టి చెక్ ను వారి ఇంటి వద్దకు వెళ్లి అనిల్ కుమార్ కు బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షుడు భైండ్ల సత్య నారాయణ,ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్,ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్,మండల అధ్యక్షులు బికొండ రాములు,రంజిత్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ఉద్యోగ పదవీ విరమణ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నంబర్ 29:**
మెదక్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ అధికారిగా విధుల యందు,క్రమశిక్షణ,అంకిత భావానికి అంచలంచెలుగా మారుపేరుగావించిన బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.శుక్రవారం మెదక్ పట్టణంలోని మాయ గార్డెన్ లో బీసీ సంక్షేమ అధికారిగా మెదక్ జిల్లాలో పనిచేసే బిసి సంక్షేమ అధికారి పదవీ విరమణ పొందుతున్న నాగరాజ్ గౌడ్ కు పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగాహాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ తన విధి నిర్వహణతో పాటు బీసీ సంక్షేమ శాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవిరాల కృషి చేశారని కొని ఆడారు. అధికారులు బదిలీపై వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు.కొందరు మాత్రమే విధుల యందు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తారని, వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ ఉంటారని ప్రశంసించారు. పదవీ విరమణ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు.అంతకుముందు కలెక్టర్ శాలువాలు మెమొంటోలు పూల బొకేలతో బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ను ఘనంగా సత్కరించారు.పదవీ విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ కి టీఎన్జీవోస్,కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు.ఈ పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి,జాముల నాయక్,మత్స్య శాఖ అధికారి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరేందర్,కార్యదర్శి రాజ్ కుమార్,సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 29:**



మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి శుక్రవారం నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నిర్మల్ జిల్లా దీక్ష దివస్ ఇంచార్జ్ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చిన కేసీఆర్ రాష్ట్ర సాధన కోసం మృత్యువును ముద్దు పెట్టుకొనేందుకు తెగిం చిన నవంబర్ 29 వ రోజు దీక్ష దివస్ అని అన్నారు. దశాబ్దాలుగా గోసపడుతున్న తెలంగాణ ప్రాంతం సాగిస్తున్న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఒక అపూర్వ ఘట్టం నవంబర్ 29 అని తెలంగాణ మర్చిపోలేని రోజు ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ తెలంగాణ కోసం ఆమరణ దీక్షకు దిగిన ఉద్విగ్న సందర్భం అని మహాత్ముడి అహింసా మార్గంలో ఉద్యమాన్ని నడిపిన కేసీఆర్ తన దీక్షతో నాటి యూపీఏ ప్రభుత్వంతో 'డిసెంబర్ 9 ప్రకటన' చేయించగలిగారు. తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరుతేజాలకు కొత్త ఊపిరి లూదారు.కేసీఆర్ దీక్షకు ముందు..దీక్ష తర్వాత రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణా అభివృద్ధి కేవలం కేసీఆర్ తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ సమన్వయకర్త రామ్ కిషన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విజయలక్ష్మి, ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా, జాన్సన్,నాయక్, ముధోల్ నియోజకవర్గం సమన్వయ కర్తలు నిర్మల్, ముధోల్,ఖానాపూర్ మూడు నియోజక వర్గాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డయల్ 100 కాల్స్ పై తక్షణమే స్పందించాలి

**తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలి**

**చిలిపి చేడ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి**





**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 29:**
మెదక్ జిల్లా ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ సూచించారు. శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా చిలిపి చేడ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్.మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందుండి డయల్ 100 కాల్స్ పై తక్షణమే స్పందించాలని సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితలకు న్యాయం చేయాలనిఅలాగే సిసి కెమెరాల ప్రాము ఖ్యతను తెలియజేస్తూ అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చుని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5%ం% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకు న్నారు.పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ా% విధానాన్ని పాటిస్తూ పరి శుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమ పద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాం తాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సం బంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువ తకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం విని యోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరి శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమ స్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, చిలిపి చేడ్ ఎస్.ఐ నర్సింలు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం

**మూఢనమ్మకాలపై మహిళా జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు**

**మెదక్ డీఎస్పి ప్రసన్నకుమార్**



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 29:**
మెదక్ పట్టణంలోని మహిళ జూనియర్ కళాశాలలో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ టౌన్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో మహిళల రక్షణ- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ ప్రసన్నకుమార్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు, ప్రిన్సిపాల్ యాతిరాజ్ వల్లి, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్థానిక బిఆర్ఎస్ నేతలు



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 29**
మునగాల:రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే భోజనం విషతుల్యమై పదుల సంఖ్యలో విద్యార్థులు మరణించడం, వేలమంది విద్యార్థులు అనారోగ్యానికి గురికావడానికి రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాలశాఖ ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంమే కారణమని బిఆర్ఎస్ మునగాల పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని వారు స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు, ఈసందర్భంగా వారు విద్యార్థిని మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు భోజనంలో పురుగులు వస్తున్నాయని ద్వారా తమ ఆరోగ్యానికి గురవుతున్నామని తెలపడం జరిగింది, అనంతరం వారుమాట్లాడుతూ,రాష్ట్ర పౌరసరఫరాలశాఖమంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, దంపతులు ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో విద్యార్థులకు అందించే రేషన్ బియ్యం పూర్తిగా పురుగుల మయంగా ఉన్నాయని తద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత వాంతులు విరోచనాలు కడుపులో నొప్పి లాంటి సమస్యలు తలెత్తుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా కూడా సివిల్ సప్లై ద్వారా పంపిణీ చేస్తున్న పురుగుల బియ్యం మూలంగానే విద్యార్థులకు అనారోగ్య సమస్య తలెత్తుతుందని అన్నారు, ప్రస్తుత విద్యార్థుల మరణాల సమస్యకు భోజనం తయారు చేసే కార్మికుల్ని మరియు ప్రభుత్వ ఉద్యోగులను బాధ్యులు చేయడం వారిపై చర్యలు తీసుకుంటామన్నడం సమంజసం కాదని ,ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న ఎనిమిది నెలల బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, పురుగులు లేకుండా నాణ్యతతో కూడిన సన్నబియాన్ని మధ్యాహ్నం పథకం కోసం విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్పి రామయ్య, చీకటి శీను, నవీన్ రెడ్డి, వసంతకుమార్, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'దీక్షా దివస్



**తెలంగాణ తల్లి చిత్రపటానికి అమరవీరుల స్తూపానికి పూలమాలతో ఘనంగా నివాళులు**

**కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,ప్రస్తుత నర్సాపూర్ ఎమ్మెల్యే సుని తా లక్ష్మారెడ్డి**

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 29:**

మెదక్ జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి.జగపతి మల్లికార్జున గౌడ్, నాయకులు తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ అంజనేయులు, బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి'దీక్షా దివాస్'ను ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి,చిత్రపటానికి అమర వీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలాభిషేకం చేశారు, దీక్ష దివాస్ వద్ద ఉద్యమం సమయంలో చేసిన పోరాటాల చిత్రపటాల గ్యాలరీని ప్రారంభించి ఫోటోలను వీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రాణాలకు తెగించి కొట్లాడారని అన్నారు. 2009లో నవంబర్ 29న 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ చచ్చుడో' అన్న దృఢ సంకల్పంతో ఆమరణ నిరాహారదీక్షకు నాటి తెలంగాణ ఉద్యమ నేత,నేటి మాజీ సీఎం కేసీఆర్ పూను కున్న సందర్భాన్ని గుర్తు చేశారు.కేసీఆర్ దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది అన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాడు కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగానికి తెగించిన సందర్భాన్ని తెలంగాణ గడ్డ ఎన్నటికీ మర్చిపోలేదన్నారు. తెలం గాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివాస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29 వ తేదీన కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిం దని తెలిపారు. ఈ దీక్ష యావత్ భారతదేశ రాజకీయ వ్యవ స్థను కదిలించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నా మని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసిం దన్నారు. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెర వేర్చిందని



చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి.జగపతి మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.కృష్ణారెడ్డి,నాయకులు కంఠ రెడ్డి తిరుపతి రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్,5 వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,కో కన్వీనర్లు.కృష్ణగౌడ్ లింగారెడ్డి,జుబేర్ అహ్మద్ ,మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్,భీమరి కిషోర్, జయరాజు,మాజీ కౌన్సిలర్ చంద్రకళ,మెదక్ నర్సాపూర్ నియోజక వర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు,పిఎసిఎస్ చైర్మన్‌లు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు,సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**చదువుతోపాటు ఆటల్లో రాణించాలి**

**మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఆకస్మిక తనిఖీలో**

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు కోనరావుపేట మండలంలోని మరిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రభుత్వ విప్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు మెనూలో ఏ ఆహార పదార్థాలు పెట్టారో అడిగి తెలుసుకున్నారు అనంతరం విప్ మాట్లాడతు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు ఆటలు దేహదారుఢ్యానికి మనోవికాసానికి దోహదం చేస్తాయని వివరించారు అనంతరం ఇటీవల మరణించిన గజ్జెల అజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో 14 లక్షల 30 వేల విలువగల 44 ముఖ్యమంత్రి సహాయ నిధి చేక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశార వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు అందులో భాగంగానే రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు వివిధ అనారోగ్య కారణాలవల్ల చికిత్స తీసుకునే వారికి ఎల్ఓసిలను మంజూరు చేపించడం జరుగుతుందని తెలిపారు..

# రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా**

**వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు**

**జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన**

**ఆలయప్రధాన అర్చక ఈశ్వరిగారి సురేష్ శర్మ**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిది

కార్తీక మాసం సందర్భంగా దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది: 02-11-2024 శనివారం నుండి తేది: 01-12-2024 ఆదివారం వరకు సామూహిక కార్తీక దీపోత్సవం సందర్భంగా రాజన్న ఆలయ కళావేదిక ప్రాంగణంలో ఆలయ ప్రధాన అర్చక ఈశ్వరిగారి సురేష్ శర్మ జ్యోతిప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రాంభించారు ఈ నేపథ్యంలో రాజన్న దేవాలయ భజనబృందం వెంపటి సంతోష్ కుమార్, ఎం మొగిలి సత్యనారాయణ రాజమల్లయ్య వారిచేసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు సామూహిక కార్తీక దీపోత్సవం రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంను సుహాసినీలచే సా 6:00 గం ల నుండి రాత్రి 8:00 గ ల వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ నిర్వాహకులు శ్రీమతి లక్ష్మీ ముఖ్య అర్చక గోపన్న చందు కట్యూరి వెంకటయ్యమరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావు లేకుండా సర్వే వివరాలు నమోదు చేయాలి : తహశీల్దార్ సునీత ఎలిజబెత్



ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 29

సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ముదిగొండ తహశీల్దార్ సునీత ఎలిజబెత్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో జరుగుతున్న డేటా ఎంట్రీ నమోదును శుక్రవారం పరిశీలించారు. ఆన్లైన్ లో ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ నమోదు ను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ముదిగొండ మండల వ్యాప్తంగా 25 గ్రామ పంచాయితీలలో 160 బ్లాక్లలో 140 మంది ఎన్యుమరేటర్లు, 15 మంది సూపర్వైజర్లు సర్వేలో పాల్గొన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం కుటుంబాలు 21,730 కుటుంబాలు వాటిలో అన్ని కుటుంబాలు 100 శాతం సర్వే పూర్తి అయినట్లు పేర్కొన్నారు. సర్వే వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించేందుకు 40 మంది ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే డేటా ఎంట్రీ నమోదు ను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైతే రాత్రింబవళ్లు చేయిస్తామని అన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసన్న కుమార్, మండల పంచాయతీ అధికారి వాల్మీకి కిషోర్, ఏ.ఎస్.ఓ విప్పర్ల సుమన్ ఉన్నారు.

# జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రస్తుత 2024-25 సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం సి.ఎం.ఆర్. కోసం మిల్లుల యజమానులు బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్లు వెంటనే సమర్పించాలని తెలిపారు. ఈ సంవత్సరం ధాన్యం కేటాయింపులు జరుగుతున్న దృష్ట్యా మిల్లర్లు గ్యారంటీ లను, అగ్రిమెంట్లు అందజేయాలని తెలిపారు. గత 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధించిన పెండింగులోఉన్నసి.ఎం.ఆర్.వెంటనే సరఫరా చేయాలనీ లేనిచో డిఫాల్ట్ అయిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సర ఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సర ఫరాల అధికారి నరసింహ రావు,రైస్మిల్లర్లు పాల్గొన్నారు.

# యోగా పోటీలు నిర్వహించడం అభినందనీయం



**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లాలో యోగా పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక యోగా భవన్లో 68వ ఎస్.జి.ఎఫ్. రాష్ట్రస్థాయి యోగాసన చాంపియన్ షిప్ పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి 10 జిల్లాల్లోని 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు యోగా పోటీలు నిర్వహించడం అభినందీయమన్నారు. విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని అన్నారు. యోగా వలన శారీరకంగా, మానసికంగా వృద్ధి చెందుతారని అన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే పోటీల్లో పాల్గొంటున్న బాల బాలి కలకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ప్రభుత్వం క్రీడలపై దృష్టి సారించిందనీ, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలి పారు. జిల్లా విద్య శాఖాధికారి, ఎస్. జి.ఎఫ్. అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, ఈ యోగా పోటీల్లో అన్ని ఉమ్మడి జిల్లాల్లో నుండి 140 మంది బాల బాలికలు పాల్గొం టున్నారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారికి వసతి సౌక ర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో పలువురు సంఘాల నాయకులు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పరిశీలకులు సతీష్, పుష్పలీల, వివిధ సంఘాల నాయకులు, ఎస్. జి.ఎఫ్. కార్యవర్గ సభ్యులు, పి.ఈ.టీ.లు, కోచ్ మేనేజర్లు, పోటీల్లో పాల్గొనే బాల బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి సంజీవని

**ప్రజా ఆరోగ్యాన్ని కోసం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్**





దేవరకొండ నీలగిరి వార్త

దైనందిన జీవితంలోసగటు మనిషి నిత్యం శ్రమతో కూడిన సంపాదనతో ఆరోగ్యాల పట్ల అనుకోని పరిస్థితుల్లో వచ్చే సమస్యలను ఎదుర్కొని ఆరోగ్యంగా ఉండడం కోసం కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంజీవనిల మనకు బాసటగా నిలుస్తుందని కేర్ హెల్త్ ఇన్సూరెన్స్సభ్యులు తెలిపారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య బీమా తప్పనిసరిగా మారిందని ఊహించని అత్యవసర పరిస్థితుల్లో అది మనల్ని రక్షిస్తుంది ముఖ్య అతిథి ఉదయ్ శంకర్ జ అన్నారు.దేవరకొండ పట్టణంలో శుక్రవారం నాడు డిండి రోడ్లో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ పరిధిలో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రజలకు మరింత చేరువుగా సేవలందించేందుకు కార్యాలయాన్ని ప్రారంభించామని ఆయన అన్నారు. ఆరోగ్య బీమా ప్రధాన లక్ష్యంతో మధ్యతరగతి కుటుంబంలో ఎవరైనా అనారోగ్యం పాలైతే రోడ్డున పడకుండా కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ముందు జాగ్రత్తగా వారికి కుటుంబ అవసరాల నిమిత్తం ప్రత్యేక పాలసీలు తీసుకొస్తుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉదయ్ శంకర్ జా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జెడ్బిఎ, శేఖర్ వెన్నం , మీలా రఘునాథ్, కంభంపాటి నరసింహ, గుండు సురేష్ ,మహా లక్ష్మయ్య,రమేష్ గౌడ్, రంగాంజనేయులు, రఫిక్, దీపక్, రాకేష్ ,రవి, శ్రీను, వెంకటేష్, ఆంజనేయులు, బాసిత్, రాంబాబు ,అజ్మీర్, అన్వేష్ ,ఖాదర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యుల సర్వసభ్య సమావేశం

**సమిష్టి కృషితో అసోసియేషన్ను ముందుకు తీసుకెళ్తా**

**భవిష్యత్తు కార్యాచరణను సమావేశంలో చర్చించిన అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అభివృద్ధి కోసం తాను సాయశక్తిలా కృషిచేసి అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. దేవరకొండ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియే షన్ అధ్యక్షులు పసుపులేటి కృష్ణ, ప్రధాన ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి, కోశాది, కారి మేదరి భాస్కర్, దేవరకొండ మండల అసోసి యేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి పులిజాల భాస్కర్, తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ కార్యదర్శి సమడం జయరాములు, నల్లగొండ జిల్లా మాజీ కోశాధికారి నీల సంజీవ్ కుమార్, మాజీ అధ్యక్షులు మణిదీప్, సందీప్, దేవరకొండ మండల అసోసియేషన్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.





ఎల్లారెడ్డి నియోజకవర్గం:

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం లో అయ్యప్ప స్వామి సామూహిక పడి పూజ మహెూత్సవంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ .

# సీఎం కప్ ను విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 20 24 ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ చాంబర్స్ లో సీఎం కప్-2024 నిర్వహణపై అధికారులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ ను గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చే నెల (డిసెంబర్) 7, 8 వ తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండలాల్లో, డిసెంబర్ 16 నుండి 21వ తేదీ వరకు జిల్లాస్థాయిలో వాలీబాల్, యోగ, అథ్లెటిక్స్, పేరా గేమ్స్, ఖో ఖో, ఫుట్బాల్, బ్యాడ్మింటన్, రెజ్లింగ్, హ్యాండ్ బాల్, సైక్లింగ్, టేబుల్ టెన్నిస్, లాండ్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, ఆర్చేరి, చెస్, జూడో, బేస్బాల్, నెట్ బాల్, సాఫ్ట్ బాల్, జిమ్నాస్టిక్స్ , కరాటే , టైక్వాండో, హాకీ, బాక్సింగ్, కిక్ బాక్సింగ్, బాస్కెట్బాల్, స్విమ్మింగ్, షూటింగ్, స్క్వాష్, బిలియర్స్, షూటింగ్ తదితర క్రీడల్లో షెడ్యూల్ ప్రకారం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులను భాగ్య స్వాములు చేయాలని, నిష్పక్షపాతంగా ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రంలో వరంగల్ జిల్లాను అగ్రగామిగా నిలిచేలా చూడాలన్నారు. వరంగల్ లోని ఓ సిటీ స్టేడియం, చింతల్ మైదానంలో, దేశాయిపేట లోని సీకేఎం కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీ రవీందర్, డి ఎం హెచ్ ఓ సాంబశివరావు, డి వై ఎస్ ఓ సత్యవాణి, డిపిఓ కల్పన, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ సీటు సాధించిన దళిత విద్యార్థినికి ఆర్థిక సహాయం

**వ్యాక్ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ వన్నాల వెంకటరమణ సాయం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

12వ డివిజన్ ఎంహెచ్ నగర్ కు చెందిన జన్ను సత్యరాజ్ కుమార్తె జన్ను సబిత మెడికల్ సీటు సాధించి తనకు కావలసినటువంటి పుస్తకాల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థినికి వ్యాక్ ఫౌండేషన్ వారు సమాచారం తెలుసుకొని వ్యాక్ ఫౌండేషన్ సెక్రటరీ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్: వన్నాల వెంకటరమణ వ్యాక్ ఫౌండేషన్ ద్వారా ఎనిమిది వేయిల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. డాక్టర్ వన్నాల వెంకటరమణ తమ వంతు ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ద్వారా అందిస్తామని, మంచి ఉన్నతమైన ఫలితాలను సాధించి. తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థినికి ధైర్యాన్ని అందించడం జరిగింది. డాక్టర్: వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్: "వన్నాల అరవింద్ కుమార్" స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 700 పైచిలుక కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. అంతేకాకుండా తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బిజెపి నేతలు జన్ను సుబ్రహ్మణ్యం, ముంద్రాతి వెంకన్న, మల్లికార్జున్, దామెరసదానందం, అడ్లూరి క్రాంతి, అపురూప సాయి పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని దీపాలు వెలిగించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర అభివృద్ధిలో ముందుండాలని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని కోరుకున్నట్టు తెలిపారు.

## ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు

**ప్రతి శుక్రవారం సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లీనిక్**

**జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 29:

సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సిన పద్దతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డు లోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్దుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.

ఫార్మసీ ఇంటర్న్ షిప్ క్రింద విధులు నిర్వహించే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని, ఇంటర్న్ షిప్ సమయంలో విధులకు హాజరు కాకపోతే భవిష్యత్తులో విధులు ఎలా నిర్వహిస్తారని, రాని ఫార్మసీ స్టూడెంట్ ల పై వారి కళాశాల ప్రిన్సిపల్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయిస్తామని, అత్యధికంగా అవసరమున్న చోట వీరి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఎక్కడపడితే అక్కడ ఉన్న గోడ ప్రతులను తొలగించి, ఎంట్రన్స్ లోపల ఒకే దగ్గర కనపడే విధంగా అంటించాలని అన్నారు. ఆసుపత్రిలో లైటింగ్ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ –2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెల వారి నేర సమీక్షలో భాగంగా పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో కమిషనరేట్ కార్యాలయములో శుక్రవారం నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ వారిగా పెండిరగ్ కేసులు, కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టు,రుజువుల సేకరణ, కోర్టులో కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా. అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, అక్రమంగా పిడిఎస్ రైస్, ఇసుకను అక్రమంగా రవాణాకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని. ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్ఫూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాల్సి వుంటుందని. రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకోని స్టేషన్ అధికారులు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి తగు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని. పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా వుండాలని. భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌తో పాటు, ఏసిపిలు జితేందర్ రెడ్డి, మధుసూధన్ ,దేవేందర్ రెడ్డి, కిషోర్ కుమార్ పార్థసారథి, విజయ్‌కుమార్, తిరుపతి, భీంశర్మ, సైదులుతో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## సమరశీలానికి అరుణాంజలి

**కడపటి వీడ్కోలుకు కదిలొచ్చిన జనం**

**అశ్రునయనాల మధ్య పోటు అంతిమ యాత్ర**

**మమత వైద్య కళాశాలకు పార్థివ దేహం**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 29:

కడ వరకు కమ్యూనిస్టుగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చి కమ్యూనిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ఆశలు రేపిన సమరసేనాని పోటు ప్రసాద్కు ఘనంగా నివాళులర్పించారు. ఆయనకు కడపటి వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కమ్యూనిస్టు శ్రేణులు, వామపక్ష అభిమానులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు కదిలొచ్చారు. అమర్ హై పోటు ప్రసాద్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. పోటు ప్రసాద్ తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేసుకుంటూ కళ్లు చెమరుస్తుంటే అరుణ పతాకం చేబూని అడుగులేశారు. బుధవారం మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ నుంచి ప్రారంభమైంది. ప్రజల సందర్శనార్థం పార్థివ దేహన్ని పార్టీ



కార్యాలయానికి తరలించిన నేతలు సంతాప సభ అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. పోటు ప్రసాద్ 64 సంవత్సరాల వయస్సుకు సంకేతంగా 64 అరుణపతాకాలను చేబూనిన యువ దళం ముందు నడవగా ఆ తర్వాత డప్పు దళం, పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు ర్యాలీగా కదిలారు. బైపాస్ రోడ్డు, ఆర్టీవో కార్యాలయం, గట్టయ్య సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటి హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా ర్యాలీ మమత మెడికల్ కళాశాలకు చేరుకుంది. దారి పొడవునా జనం ప్రసాద్కు నివాళులర్పించారు. సమకాలిన రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటి ఖమ్మంజిల్లా రాజకీయాలలోనూ ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ యవనిక పైన తనదైన ముద్రవేసిన పోటు ప్రసాద్కు ఘనమైన వీడ్కోలు లభించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ నేత మరణానికి జనం ఇంతగా స్పందించలేదంటే అతిశయోక్తి కాదు. విద్యార్థి ఉద్యమం నుంచి ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆయన బంధం, త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన కుటుంబం వెరసి ప్రసాద్ను ఉద్యమ పదంలో ఒక వేగుచుక్కలా నిలిపింది. బరువెక్కిన హృదయాలు అమర్ హై నినాదాలతో ముందుకు సాగాయి. ప్రసాద్ కోరిక మేరకు కుటుంబ సభ్యులు 1/2 ఆయన పార్థివ దేహన్ని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు. మమత వైద్య విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యుల నుంచి అశ్రు నయనాల మధ్య స్వాధీనపర్చుకున్నారు. మమత సంస్థలకు అంకురార్పణ చేసిన వారిలో పోటు ప్రసాద్ ఒకరని పోటు ప్రసాద్, పువ్వాడ ఉదయ్ కుమార్ బంధాన్ని జయశ్రీ గుర్తు చేసుకున్నారు. ఉదయ్, ప్రసాద్ అనుబంధాలకు గుర్తుగా ఉదయ్ చిత్ర పటం సాక్షిగా ప్రసాద్ పార్థివ దేహన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కొరకు అప్పగించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, పోటు ప్రసాద్కు అత్యంత ఆప్తులుగా ఉన్న దండి సురేష్, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, గోవిందరావు, పలువురు యువ నేతలు ఆయన పార్థివ దేహన్ని మోశారు. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ అగ్రభాగాన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు, కుమారుడు సాత్విక్, తల్లి సక్కుబాయి, సతీమణి నిర్మల, సోదరి, సోదరులు పాల్గొన్నారు.

## పోటు ప్రసాద్ అజరామరుడు

**ఎర్ర జెండాకు వన్నెతెచ్చిన చైతన్య స్ఫూర్తి**

**ఇబ్బందులకు ఎదురెళ్లిన దిశాలి**

**ఆశయం, ఆచరణ, మూర్తిభవించిన ఘనుడు**

**పోటు ప్రసాద్ సంతాప సభలో వక్తలు**

**విలపించిన అజయ్, పాకాలపాటి, సహ వక్తలు**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 29:

త్యాగాలకు చిరునామాగా, పోరాటాలకు బాసటగా ఉద్యమ పదాన చిరస్థాయిగా నిలిచిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అజరామరుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎర్ర జెండా ఉన్నంత కాలం పోరాడే వారి ప్రతి గుండెల్లోనూ పోటు ప్రసాద్ చిరస్థాయిగా నిలిచి ఉంటారని ఆయన తెలిపారు. బుధవారం మరణించిన పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ అసలైన కమ్యూనిస్టుకు పర్యాయ పదంగా పోటు ప్రసాద్ నిలిచారని కమ్యూనిస్టు ఎలా ఉండాలో, ఎలా పనిచేయాలో ప్రసాద్ అలా పనిచేశారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం నిస్సేజంలో ఉన్నప్పుడు ఒక స్ఫూర్తిని రగిల్చిన అమరుడు ప్రసాద్ అన్నారు. చాలా మంది కమ్యూనిస్టుగా జీవించాలని ఆశపడేలా, తాపత్రయపడేలా ప్రసాద్ జీవితం సాగిందని కూనంనేని తెలిపారు. ఇబ్బందులకు ఎదురెళ్లడమే ఆ కుటుంబానికి తెలుసని ఒక సంపన్న కుటుంబంలో జన్మించి పేదల కోసం అష్ట కష్టాలు పడిన ఒక త్యాగమయ కుటుంబం పోటు ప్రసాద్ దన్నారు. నాయనమ్మ ఎర్రమ్మ, తండ్రి రాఘవయ్య వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పోరాట వారసుడిగా పోటు ప్రసాద్ విద్యార్థి, ట్రేడ్ యూనియన్ రంగాలలో పనిచేసి ఎన్నో సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఏ పని అప్పగించినా పట్టుదలతో, కసితో పనిచేసి విజయాన్ని సాధించేవాడని సమకాలిన రాజకీయాలలో సైద్ధాంతిక అవగాహన కలిగి సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన అతి కొద్ది మందిలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. నాటి విద్యార్థి ఉద్యమం నుండి

నుంచి విద్యుత్ ఉద్యమం, ఇందిరా పార్కు స్వాధీన ఉద్యమం వరకు పోరాటంలో ముందు నిలిచేవారని లాఠీ దెబ్బలైనా తిన్నాడు కాని వెనుతిరగలేదని కూనంనేని తెలిపారు. 2007లో భూ పోరాటాల సందర్భంగా
ఖమ్మంజిల్లాలో ప్రసాద్ నిర్వహించిన పాత్ర చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ప్రసాద్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని కాని ప్రసాద్ వేసిన పాదులు పెరిగి వికాసిస్తుండడంతో కమ్యూనిస్టు ఉద్యమం పట్ల ప్రజలకు విశ్వాసం కలిగేలా చేసినందుకు సంతోషం కలుగుతుందన్నారు. ప్రసాద్ ఆశయ సాధన కోసం పునరంకితం కావాలని కూనంనేని పిలుపునిచ్చారు.

**మమత సంస్థలకు అంకురార్పణ చేసిన పోటు: పువ్వాడ అజయ్**

దినదిన ప్రవర్థమానమై దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద సంస్థలుగా కీర్తి గడించిన మమత సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ చేసినవాడు పోటు ప్రసాద్ అని రాష్ట్ర మాజీ మంత్రి పోటు ప్రసాద్ స్నేహితుడు పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. తన సోదరుడు ఉదయ్కుమార్, పోటు ప్రసాద్ను కలిసి ప్రతిభ ప్రజ్ఞ కళాశాలలను స్థాపించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ సంస్మరణ సభలో మాట్లాడుతూ మా సోదరుడు ఉదయ్కుమార్ మాకెంతో పోటు ప్రసాద్ కూడా అంతేనని తెలిపారు.

**సంపూర్ణ కమ్యూనిస్టు ప్రసాద్ : తమ్మినేని**

విద్యార్థి ఉద్యమం నుంచి నిన్న మొన్నటి వరకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించిన పోటు ప్రసాద్ జీవితాన్ని పరిశీలిస్తే ఆయన ఒక సంపూర్ణ మానవుడని అన్నింటికి మించి సంపూర్ణ కమ్యూనిస్టు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కష్ట కాలంలో కమ్యూనిస్టుకు దన్నుగా నిలిచి ఉద్యమ వ్యాప్తికి కృషి చేసిన వ్యక్తులలో పోటు ప్రసాద్ ఒకరన్నారు. పోటు ప్రసాద్ సంతాప సభలో తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టులు బలహీనపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లోనే కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. ఒక పక్క బలహీనపడుతూ మరో పక్క అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రసాద్ లాంటి వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. కమ్యూనిస్టుల ఎజెండా లేని దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకమే అవుతుందని ఆయన తెలిపారు. సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన గొప్ప మానవతా వాది పోటు ప్రసాద్ అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటన్నారు. ప్రసాద్ అనుబంధం మరువలేనిది పాయం
2/3
పోటు ప్రసాద్‌తో తన అనుబంధం మరువలేనిదని ఉద్యమ స్రవంతిలోకి తనను తీసుకు రావడంలో ఆయన అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సంతాప సభలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పోటు ప్రసాద్ తన అనుబంధం కొనసాగుతుందని నిజాయితీకి నిలువుటద్దమన్నారు. కార్యశీలత, ప్రణాళిక తదితర విషయాలు ప్రతి ఒక్కరూ పోటు ప్రసాద్ నుంచి నేర్చుకోవాలని పాయం సూచించారు. ఆయన మరణం సమకాలిన రాజకీయాలకు తీరని లోటని పాయం నివాళులర్పించారు.

**నిబద్దత గల కమ్యూనిస్టు : మువ్వా**

పోటు ప్రసాద్ అత్యంత నిబద్దత కలిగిన కమ్యూనిస్టు అని కడ వరకు సత్యశీలతతో జీవించారని నీటి పారుదల, అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు తెలిపారు. పోటు ప్రసాద్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ నిజాయితీపరుడిగా, కార్యదర్శుడిగా పోటు ప్రసాద్ పేరొందారని విజయ్బాబు తెలిపారు. ఆయన మరణం ఖమ్మంజిల్లా రాజకీయాలకు ప్రత్యేకించి పేదల పోరాటాలకు తీరని లోటన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, మహ్మద్ మౌలానా, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, టిడిపి జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎం ఎల్ పార్టీ నాయకులు విజయ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, పలు జిల్లాల కార్యదర్శులు, కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, ప్రసాద్ తనయుడు సాత్విక్, సోదరి పోటు కళావతి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, ఏఐఎస్ఎఫ్. ఏఐవైఎఫ్ బాధ్యులు రామకృష్ణ, పుట్టా లక్ష్మణ్, ఆరికె తదితరులు ప్రసంగించారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద.**

**ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో అభివృద్ధి పనుల పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ నగరం లో ఎం జీ ఎం ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి, మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు.
శుక్రవారం ఎం జీ ఎం ఆసుపత్రి ఆవరణ లో కొనసాగు తున్న అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసు పత్రి ఆవరణలో కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించి ఆసుపత్రికి వచ్చే రోగుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతం గా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన 6 ఓపి రిజి స్ట్రేషన్ కౌంటర్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల పునరుద్ధరించి సుందరీకరించిన పేషెంట్ వెయిటింగ్ హాలు, వయోవృద్ధుల కోసం నిర్మించిన ఓపి గది తో పాటు రోగుల అవసరార్థం నిర్మించిన టాయ్ లెట్ల ను పరిశీలించిన కలెక్టర్ త్వరగా రోగులకు అందుబా టులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.
డయాలసిస్ విభాగంలో నీటి కొరత వల్ల డయాలసిస్ జరగడం లేదని కలెక్టర్ దృష్టికి రోగులు తీసుకువెళ్లగా స్పందించిన కలెక్టర్ బోర్ వెల్‌తో పాటు పైప్ లైన్ వేయించడం జరిగిందని ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి తక్షణమే డయాల సిస్ ప్రక్రియ మొదలు పెట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సూపరిండెంట్ డా.కిషోర్ కుమార్, ఆర్ ఎం ఓ లు మురళి, శ్రీనివాస్, శశి, డి ఎంసీ రేణుక తహసిల్దార్ ఇక్బాల్ పాల్గొన్నారు.

## నల్లపూసల గొలుసు బాధితురాలికి అందజేత



భద్రాచలం నీలగిరి వార్త :

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న బాధితురాలికి ఎస్ పి ఎఫ్ సిబ్బంది దాన్ని అందజేశారు. రాత్రి ఎస్పీఎఫ్ సిబ్బందికి నల్లపూసల గొలుసు లభ్యం కాగా ఈ విషయం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆ నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళను గుర్తించి అందజేయాలని ఈవో సూచించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళ వచ్చి తగిన ఆధారాలను చూపించడంతో ఎస్పీఎఫ్ సిబ్బంది ఆ గొలుసును ఆమెకు అందజేశారు. విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళకు అందజేసిన ఎస్పీఎఫ్ సిబ్బందిని దేవస్థానం ఈవో రమాదేవి, సిబ్బంది భక్తులు అభినందించారు.

## ఘనంగా దీక్షదివస్ సంబురాలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు లోని నాని గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అధ్యక్షతన జరిగిన దీక్షదివస్ కార్యక్రమం .ప్రత్యేక ఆకర్షణగా నిలిచినా కేసీఆర్ భారీ కటౌట్. పాలాభిషేకంతో కేసీఆర్ కి ధన్యవాదములు తెలిపిన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి.కళాకారుల ధూంధాం, కేసీఆర్ జీవిత చరిత్ర, అతిధుల స్పీచ్ లతో దద్దరిల్లిన సమావేశం ప్రాంగణం.దీక్షదివస్ సందర్భంగా వరంగల్ నాని గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా దీక్షదివస్ కార్యక్రమం నిర్వహించారు. అమరవీరులకు నివాళులు అర్పించిన తెలంగాణ తల్లికి పూలమాల వేసి కేసీఆర్ భారీ కటౌట్ పాలాభిషేకం, పూలభిషేకం చేసి కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు దీక్షదివస్ వరంగల్ ఇంచార్జ్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ముఖ్య అతిధిగా ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి దయకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడతూ తెలంగాణ తెచ్చిన మహానుభావుడు బిఆర్ఎస్ పార్టీ అంటానే ప్రజల పక్ష పార్టీ ఆనాడు తెలంగాణ ఉద్యమం లో ఎన్ని కేసులు పాలై రాష్ట్రం సాధించుకున్నాం రానున్న రోజుల్లో కూడా ప్రతి కార్యకర్తకు గులాబీ జెండా తోడుగా అండగా వుంటది,ఇప్పుడు ఉన్నా ప్రతి కార్యకర్త నిజమైన నీఖరసైనా కార్యకర్త పార్టీ పదవులు పొంది పార్టీ కి నష్టం చేసి పోయిన నాయకులు ఈ రోజు వల్ల పరిస్థితి ఎలా ఉందో వారికే అర్థం అవుతుంది.ఈ రోజు ఇంత మంది నా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల మధ్య ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని నరేందర్ పేర్కొన్నారు.

